వాన దేవుడే దిక్కు

- నీరు లేక ఎండిన చెరువులు
- మరమ్మతులకు నోచుకోక బోసిపోయిన వైనం
- పట్టించుకోని అధికార యంత్రాంగం



కొడంగల్ చెరువుకట్టపై నెర్రెలు

కొడంగల్ : నియోజకవర్గంలోని నోటిఫైడ్ చెరువులు కుంటలకు మరమ్మతులు లేక బోసిపోయాయి. సాగునీరు లేక ఆయకట్టు భూములు బీడుగా మారాయి. నియోజకవర్గంలో 461 చెరువులు, కుంటలు ఉన్నాయి. ఆయా చెరువుల కింద వేల ఎకరాల ఆయకట్టు ఉంది. అయినా పంటలు పండక పొలాలు ఎడారిని తలపిస్తున్నాయి. వర్షాధార పంటలపై ఆధారపడి ఈ ప్రాంత రైతులు వ్యవసాయం చేస్తున్నారు. కొంతమంది రైతులు బోర్లు వేసుకొని పంటలు పండిస్తున్నారు. కురిసిన కొద్దిపాటి వర్షం నీరైనా చెరువుల్లోకి వచ్చి చేరుతుందా అంటే కష్టమే. నోటిఫైడ్ చెరువులు.. కుంటల్లో మట్టి పేరుకు పోయింది. పాటు కాల్వలకు మరమ్మతులు లేవు. వరదనీరు చెరువుల్లోకి వచ్చే పరిస్థితి లేదు. నియోజకవర్గంలో మిషన్‌కాకతీయ పనులు నామమాత్రంగా జరగడంతో రైతులు నష్టపోయారు. నిజాం కాలంలో నిర్మించిన చెరువులకు మరమ్మతులు చేయకపోవడంతో నీటి నిల్వ సామర్థ్యం తగ్గింది. నియోజకవర్గంలో అధికంగా హస్నాబాద్ చెరువుకు 950 ఎకరాల ఆయకట్టు, కొడంగల్ చెరువుకు 550 ఎకరాల ఆయకట్టు ఉంది. కొడంగల్, బొంరాస్‌పేట, దౌల్తాబాద్ మండలాల్లోని పెద్ద చెరువులు నిండడం లేదు. దీంతో పంటలు పండడం లేదు. కొడంగల్ మండలంలో 5 నోటిఫైడ్ చెరువులు ఉన్నాయి. వందలాది మంది రైతులకు చెరువుల కింద ఆయకట్టు భూములు ఉన్నాయి. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ కాకతీయ పనులు నియోజకవర్గంలో ఆశించిన



కొడంగల్ చెరువులో మొలసిన తుమ్మచెట్లు

స్థాయిలో జరగలేదు. నోటిఫైడ్ చెరువుల్లో పనులు పూర్తికాక పోవడంతో నీటి నిల్వ లేక వెలవెలబోతున్నాయి.

నకిలీ విత్తనాలు కొని మోసపోకండి

ఏడీఏ రుద్రమూర్తి

పెద్దేముల్: విత్తనాలు, ఎరువులు ఎంఆర్‌పీ కంటే ఎక్కువ ధరలకు విక్రయాలు చేస్తే చర్యలు తప్పవని తాండూరు వ్యవసాయ శాఖ ఏడీఏ రుద్రమూర్తి హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలో పలు ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విత్తన స్టాక్, రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విత్తన కొనుగోలులో రసీదులు ఇవ్వకపోతే, అధిక ధరలకు విక్రయాలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ప్రతి విత్తనానికి ఎరువులకు రసీదులు తప్పకుండా ఉండాలన్నారు. ఎరువులు, విత్తనాలు ఎవరైనా ఎక్కువ ధరలకు విక్రయాలు చేసినట్లు ఉంటే రైతులు రాత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే వారిపై విచారణ చేసి, తప్పు రుజువైతే లైసెన్స్ రద్దుతో పాటు యజమానిపై కేసు నమోదు చేస్తామన్నారు.



పెద్దేముల్: రిజిస్టర్లను తనిఖీ చేస్తున్న ఏడీఓ రుద్రమూర్తి

వ్యవసాయశాఖ నుంచి గుర్తింపు పొందిన షాపుల్లోనే విత్తనాలు ఖరీదు చేయాలని సూచించారు. విడిగా విత్తనాలు కొనడం మంచిది కాదని, కంపెనీ లేబుల్ ఉన్న ప్యాకెట్లను కొనాలన్నారు. కార్యక్రమంలో ఏఈఓ వినయ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

అద్దె భవనాల్లోనే ప్రభుత్వ కార్యాలయాలు

- సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులకు స్థలం ఉన్నా..
- నిధుల కేటాయింపులో నిర్లక్ష్యం
- సీఎం నిర్ణయంపై అధికారుల్లో ఆశలు



చేవెళ్లలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం



శంకర్‌పల్లిలో కొనసాగుతున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

చేవెళ్ల: రాష్ట్ర ప్రభుత్వానికి ప్రధాన ఆదాయ వనరుల్లో ఒకటిగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. గత ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో ఏళ్ల తరబడి ఈ కార్యాలయాలు అద్దెభవనాల్లోనే కొనసాగుతూ వస్తున్నాయి. కేవలం ఆదాయం అందించే వనరులుగానే చేసుకున్నాయే తప్పా వాటికి సొంత భవనాలు, సౌకర్యాలు కల్పించాలనే ఆలోచన చేయలేదు. నేడు కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారుల బేటీలో రాష్ట్రానికి ఆదాయ వనరులుగా ఉన్న ఈ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు సొంత భవనాలు ఉండాలని భవనాలే కాదు వీటిని కార్పొరేట్ స్థాయిలో ఉండేలా చూడాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇక ముఖ్యమంత్రి స్థాయిలో తీసుకున్న ఈ నిర్ణయంతో కార్యాలయాలకు ఏళ్ల తరబడి వేధిస్తున్న అద్దెభవనాల సమస్యలు తీరనున్నాయే తెలుస్తోంది. సొంత భవనాలు రాబోతున్నాయనే వార్త అధికారులకు, సిబ్బందికి ఎంతో సంతోషాన్ని నింపుతోంది. ప్రభుత్వానికి ఎంతో ఆదాయాన్ని అందిస్తున్న ఈ కార్యాలయాలకు సొంత భవనాలు లేకపోవటంపై గత ప్రభుత్వ నిర్లక్ష్యం ఉట్టిపడినట్లు కన్పిస్తోంది.

రెండు అద్దెభవనాల్లోనే..

చేవెళ్ల నియోజకవర్గంలో చేవెళ్ల, శంకర్‌పల్లిలో రెండు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయి. ఈ రెండు కార్యాలయాలు అద్దె భవనాల్లోనే ఏళ్ల తరబడిగా కొనసాగుతున్నాయి. జిల్లాలో అత్యధికంగా రిజిస్ట్రేషన్‌లు జరిగే కార్యాలయాల్లో చేవెళ్ల, శంకర్‌పల్లి కూడా ముందు వరుసలో ఉన్నాయి. అయితే వీటికి ఇప్పటివరకు సొంత భవనాలు లేకపోవటం గమనార్హం. కార్యాలయాలకు ప్రభుత్వం స్థలాలను సైతం కేటాయించింది. చేవెళ్లలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి చేవెళ్లలోని కోర్టు పక్కన 9 గుంటల భూమిని ప్రభుత్వం కేటాయించింది. శంకర్‌పల్లిలో బీడీఎల్‌కు వెళ్లే రోడ్డులో ఉన్న ప్రభుత్వ స్థలంలో 20 గుంటల స్థలం కేటాయించింది. వీటికి సంబంధించిన నిధులు కేటాయించి ఉంటే సొంత భవన నిర్మాణం ఎప్పుడో జరిగేది. కానీ నిధులు కేటాయించకపోవటంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా మారిపోయింది. ఇప్పుడు సీఎం నిర్ణయంతో చేవెళ్ల , శంకర్‌పల్లి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల సొంత భవనాల ఆశలు చిగురించినట్లుగా మారాయి. సీఎం అధికారులకు సొంత భవనాలు లేని వాటికి స్థలాలు కేటాయించి భవనాలు నిర్మించేలా చూడాలని నిర్ణయించారు. కానీ ఇక్కడ స్థలాలు ముందే కేటాయించారు కాబట్టి భవన నిర్మాణాలకు నిధులు విడుదల చేస్తే సరిపోతుందని స్థానిక ప్రజలు అంటున్నారు. ఈ కార్యాలయాలకు అద్దె భవనాలు సరిపోక పలుమార్లు భవనాలు మారుస్తూ వస్తున్నారు. సొంత భవనం ఏర్పాటుతో ఈ కార్యాలయాలకు అద్దె భవనాల బాధలు తీరనున్నాయి.

నిధులు విడుదల చేయాలి



చేవెళ్ల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం చేవెళ్లలో మొదటి నుంచి అద్దెభవనంలోనే కొనసాగుతోంది. సీఎం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలను సొంతభవనాల ఏర్పాటుతో ఆధునీకరించాలనే ఆలోచన చేయటం సంతోషకరమైనది. చేవెళ్ల డివిజన్‌లో రెండు కార్యాలయాలు కొనసాగుతున్నాయి. రెండు మండలాల్లో సొంత భవనం లేకపోవటంతో అద్దె భవనాల్లోనే కొనసాగిస్తు వస్తున్నారు. రెండింటికీ ఆయా మండలాల్లో ప్రభుత్వం స్థలం కేటాయించింది. స్థలాలు సిద్ధంగానే ఉన్నాయి. ప్రభుత్వం నుంచి నిధులు విడుదల చేస్తే సొంత భవనం ఏర్పాటు అవుతుంది. సొంత భవనాలతో అద్దె సమస్యలు తీరుతాయి.

– విష్ణు, ఇన్‌చార్జి సబ్‌రిజిస్ట్రార్, చేవెళ్ల

ఘనంగా స్పీకర్ జన్మదిన వేడుకలు



అనంతగిరి: ప్రసాద్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న సుధాకర్‌రెడ్డి తదితరులు



స్పీకర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న మున్సిపల్ చైర్మన్ మంజుల రమేష్‌కుమార్ తదితరులు



ధారూరు: స్పీకర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న రఘువీరారెడ్డి

అనంతగిరి: శాసనసభ స్పీకర్ ప్రసాద్‌కుమార్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా ఉదయం ఆయన తన కూతురు–అల్లుడు అనన్యచేతన్, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి అనంతగిరి గుట్ట శ్రీ అనంతపద్మనాభ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందుకుని వేదపండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. అక్కడి నుంచి ఆలంపల్లిలోని దర్గాలో చాదర్ కప్పారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అక్కడి నుంచి నేరుగా మెథడిస్టు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేసి ఫాస్టర్ ఆశీర్వచనాలు అందుకున్నారు. అనంతరం వికారాబాద్‌లోని తన క్యాంపు కార్యాలయంలో వికారాబాద్ మున్సిపల్, మండలంతో పాటు నియోజకవర్గంలోని ఆయా మండలాలు, జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, మిత్రులు తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేయించడం, శాలువాలు కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సంబురాల్లో క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులతో కిక్కిరిసి పోయింది.

స్పీకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు

ధారూరు: శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు పీసీసీ ప్రధాన కార్యదర్శి పటోళ్ల రఘువీరారెడ్డి మంగళవారం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రసాద్‌కుమార్ నివాసంలో కలిసిన రఘువీరారెడ్డి బొకే అందించి కేక్ కట్ చేయించి స్వీట్ తినిపించారు. ఆయనతో పాటు జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు హన్మంత్‌రెడ్డి, ధారూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ రాములు, పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం

కాంగ్రెస్ నాయకుడు మహేశ్

షాబాద్: మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మల్లీ మహేశ్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని నాగర్‌కుంట గ్రామానికి చెందిన చాకలి యాదయ్య(40) అనారోగ్యంతో ఈ రోజు ఉదయం మృతి చెందాడు. గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివిధ కారణాలతో మృతి చెందిన మృతుల కుటుంబాలకు అండగా నిలుస్తామని చెప్పారు. ఇప్పటివరకు 25 కుటుంబాలకు ఆర్థికసాయం అందజేసిన మల్లీ మహేశ్‌ను గ్రామస్తులు అభినందించారు. తాను సంపాదించిన దాంట్లో కొంత మృతుల కుటుంబాలకు ఖర్చు చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో అంబేడ్కర్ జాతీయ అవార్డు గ్రహీత మల్లీ వెంకటేశ్, గ్రామస్తులు ఎల్.రమేశ్, ఎల్లేశ్, నందీశ్వర్, శిరాజ్, మల్లేశ్, రఘు, సుదర్‌రాజ్ తదితరులున్నారు.

సూర్యగిరి ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాల సూర్యగిరి ఎల్లమ్మ తల్లి ఆలయంలో పూజలు నిర్వహించారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు బారుల తీరారు. మంగళవారం అమ్మవారికి ఇష్టమైన రోజు కావడంతో దర్శనానికి ఉదయం నుంచే క్యూలో వేచియున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు బోనం, నైవేద్యం సమర్పించుకున్నారు. సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రెడ్డిగళ్ల రత్నం, పూజారులు, భక్తులు పాల్గొన్నారు.

కొండా విజయంపై సంబరాలు



బంట్వారం: విశ్వేశ్వర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న బందెయ్య తదితరులు



పూడూరు: టపాసులు పేల్చి ర్యాలీ నిర్వహిస్తున్న నేతలు

బంట్వారం: చేవేళ్ల పార్లమెంటు బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఘన విజయం సాధించడంపై కోట్‌పల్లి మండలం జిన్నారం ఎంపీటీసీ బందెయ్య మంగళవారం ఓ ప్రకటనలో హర్షం ప్రకటించారు. కొండా గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కౌంటింగ్ కేంద్రంలో ఎంపీటీసీ బందెయ్య విశ్వేశ్వర్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

మళ్లీ నరేంద్రమోదీనే ప్రధాని

పూడూరు: మరోమారు దేశ ప్రధానిగా నరేంద్రమోదీ అధికారం చేపట్టనున్నారని సినిమా సెన్సార్ బోర్డు సభ్యుడు మల్లేశ్ పటేల్ అన్నారు. మంగళవారం పూడూరు మండల కేంద్రంలో బీజేపీ అభ్యర్థులు గెలిచిన సందర్భంగా గ్రామంలో టపాసులు పేల్చి ర్యాలీ నిర్వహించారు. కార్యకర్తలకు నాయకులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ రక్షణ ప్రధానిమోదీతోనే సాధ్యమని, ప్రజలు బీజేపీకి పట్టం కట్టారని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అరుణ గెలుపుపై సంబురాలు

దుద్యాల్ : మహబుబ్‌నగర్ ఎంపీగా డీకే అరుణ గెలుపుపై మండల కేంద్రంతో పాటు హస్నాబాద్, పోలేపల్లి, హకీంపేట్ తదితర గ్రామాల్లో బీజేపీ శ్రేణులు మంగళవారం సాయంత్రం టపాసులు పేలుస్తూ సంబురాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా కొడంగల్ నియోజకవర్గ ముఖ్యనాయకులు బంటు రమేశ్ మాట్లాడుతూ.. రాత్రింబవళ్లు కష్టపడి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రతి కార్యకర్తకు ధన్యావాదాలు తెలియజేశారు. డీకే అరుణ గెలువడం పట్ల ఆయన స్వీట్లు పంచి సంబురాలు చేసుకున్నారు.

కొడంగల్‌లో..

కొడంగల్ : మహబూబ్‌నగర్‌లో బీజేపీ అభ్యర్థి డీకే అరుణ విజయం సాధించడంతో కొడంగల్‌లో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు మంగళవారం సాయంత్రం సంబరాలు చేసుకున్నారు. అంబేడ్కర్ చౌరస్తాలో టపాసులు కాల్చారు. స్వీట్లు తినిపించుకొని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పున్నంచంద్, సర్వేష్, బస్వరాజ్, మురళీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బంట్వారంలో..

బంట్వారం: చేవేళ్ల పార్లమెంటు బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడంపై ఆ పార్టీ గీతాసెల్ జిల్లా అధ్యక్షుడు ఈడ్గి వెంకటేశం గౌడ్ మంగళవారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మిఠాయిలు పంచి పెట్టి పార్టీ శ్రేణులతో కలిసి సంబరాలు జరుపుకొన్నారు.

మోమిన్‌పేటలో..

మోమిన్‌పేట: చేవేళ్లలో కొండా విశ్వేశ్వర్‌రెడ్డి విజయదుంధుబి మోగించడంతో మోమిన్‌పేటలో బాజపా నాయకులు సంబరాలు చేసుకొన్నారు. మంగళవారం సాయంత్రం మండల భాజపా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మిఠాయిలు పంచుకొని, టపాకాయలు కాల్చి సంబరాలు చేసుకొన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధారూరులో..

ధారూరు: మండల కేంద్రంలో బీజేపీ శ్రేణులు విజయోత్సవ సంబరాలు జరుపుకొన్నారు. ధారూరులో.. విశ్వేశ్వర్‌రెడ్డి విజయం సాధించడంపై బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు రమేశ్ అధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ధారూరు గ్రామ పంచాయతీ నుంచి తాండూర్ హైదరాబాద్ ప్రధాన రోడ్డు వరకు ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు విశ్వనాథం, రవీందర్‌గౌడ్, జగదీశ్వర్, అనిల్‌గౌడ్ పాల్గొన్నారు.

కుల్కచర్లలో..

కుల్కచర్ల: చేవెళ్ల బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గెలవడంపై బీజేపీ శ్రేణులు సంబురాలు నిర్వహించారు. మంగళవారం మండల కేంద్రంలో నాయకులు, కార్యకర్తలు టపాసులు కాల్చి, స్వీట్లు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రహ్లాదరావు మాట్లాడుతూ... మోదీ నాయకత్వాన్ని దేశ ప్రజానీకం బలపర్చడంతో మరోమారు బీజేపీ దేశంలో అధికారంలోకి రానుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడే సురే , బీజేపీ నేతలు ఘణపురం వెంకటయ్య, పట్లోళ్ల సామ్యారెడ్డి, మైపాల్, హన్మంతు, వెంకటయ్య, నర్సింహారెడ్డి, జానకిరాం, చంద్రలింగం, అంజనేయులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

దోమలో..

దోమ : కొండా విశ్వేశ్వర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడంతో నేతల సంబురాలు అంబరాన్నంటాయి. మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో బీజేపీ నేతలు జెండాలతో టాపాసులు కాలుస్తూ ర్యాలీలు నిర్వహించారు. రాష్ట్రంలో ఎక్కువ ఎంపీ స్థానాల్లో బీజేపీ గెలుపొందడం ఎంతో సంతోషంగా ఉందని వ్యక్తం చేశారు. రాబోవు రోజుల్లో రాష్ట్రంలో కూడా బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల బీజేపీ నేతలు, తదితరులు పాల్గొన్నారు.



ధారూరు: బాణా సంచా పేలుసున్న బీజేపీ శ్రేణులు



కుల్కచర్ల: ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటున్న బీజేపీ నేతలు



దోమ: సంబురాలు చేసుకుంటున్న బీజేపీ నేతలు



దుద్యాల్: సంబరాలు చేసుకుంటున్న నాయకులు



కొడంగల్ : నినాదాలు చేస్తున్న బీజేపీ నేతలు



మోమిన్‌పేట: మిఠాయిలు పంచుకొంటున్న నాయకులు

క్లుప్తంగా

పెద్దేముల్‌లో బీజేపీ సంబరాలు



మిఠాయి తినిపించుకుంటున్న యువకులు

పెద్దేముల్: చేవేళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి భారీ గెలుపుతో పెద్దేముల్ మండల కేంద్రంలో బీజేపీ యువకులు సంబరాలు జరుపుకొన్నారు. ఆనందంతో మిఠాయిలు, పండ్లు పంచి పెట్టి, బాణా సంచా కాల్చారు. మళ్లీ నరేంద్రమోదీ మూడవసారీ ప్రధాని ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మండల నాయకులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పరిపూర్ణం, రవి, గోపి, చిన్నా, శంకర్‌తో పాటు పాల్గొన్నారు.

సూర్యగిరి ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



భక్తులకు దర్శనం ఇస్తున్న అమ్మవారు

తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాల సూర్యగిరి ఎల్లమ్మ తల్లి ఆలయంలో పూజలు నిర్వహించారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు బారుల తీరారు. మంగళవారం అమ్మవారికి ఇష్టమైన రోజు కావడంతో దర్శనానికి ఉదయం నుంచే క్యూలో వేచియున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు బోనం, నైవేద్యం సమర్పించుకున్నారు. సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రెడ్డిగళ్ల రత్నం, పూజారులు, భక్తులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రేణుక ఎల్లమ్మ జాతర



కోత్లాపూర్ రేణుకఎల్లమ్మ ఆలయం వద్ద భక్తులు

తాండూరు రూరల్: మండల పరిధిలోని కోత్లాపూర్ శివారులోని రేణుక ఎల్లమ్మ అమ్మవారి జాతర కొనసాగుతోంది. మంగళవారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కర్ణాటక , మహారాష్ట్రతో పాటు తాండూరు ప్రాంతం నుంచి వచ్చిన భక్తులు బోనాలతో ఆలయం చుట్టూ ప్రదక్షణ చేసి నైవేద్యం సమర్పించారు. జాతరలో భాగంగా ఈ నెల 7వ తేదీన అమ్మవారి రథోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ సిబ్బంది పేర్కొన్నారు.

గాలి, వాన బీభత్సం



గాలికి ఎగిరిపోయిన పైకప్పు రేకులు

యాలాల: మండల పరిధిలో మంగళవారం సాయంత్రం గాలి, వాన బీభత్సం సృష్టించింది. రేళ్లగడ్డతండా అనుబంధ పటేల్ చింత తండా భారీ గాలికి తండాకు చెందిన సేనావత్ నందుకు చెందిన ఇంటి పైకప్పు రేకులు గాలికి ఎగిరిపోయాయి. దీంతో ఇంట్లోని సామాన్లతో పాటు బియ్యం, తిండి గింజలు వర్షానికి తడిసిపోయాయి. పటేల్‌చింత తండా నుంచి జుంటుపల్లి వెళ్లే మార్గమధ్యం ఉన్న అన్నారం వాగులో వరదనీరు మోకాలి లోతు ప్రవహించింది. అత్యవసర సమయంలో తండా నుంచి పట్టణానికి వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందని తండావాసులు ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలి

ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్‌రెడ్డి



మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి దంపతులు

నందిగామ: ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని మామిడిపల్లిలోని శ్రీరామచంద్రస్వామి దేవాలయంలో నవీన్‌రెడ్డి, లక్ష్మి దంపతులు మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నవీన్‌రెడ్డి మాట్లాడుతూ.. కోరిన కోరికలు నెరవేర్చే సీతారామచంద్రస్వామి స్వామి వారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు ముందు ఈ దేవాలయంలో ప్రత్యేకంగా మొక్కుకున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు రాఘవేందర్‌గౌడ్, గణేశ్‌గౌడ్, నర్సింహాగౌడ్ పాల్గొన్నారు.